

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి-పెరవలి, చాగల్లు, ఉండ్రాజవరం

పెరవలి మండలం కానూరు, నడుపల్లి, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఇఇ ఎన్.నారాయణ అప్పారావు, ఎఇ దేవిడ్ సిళ్వల్ తెలిపారు. చాగల్లు మండలం చాగల్లు, నెలటూరు, మీనా నగరం, లిఫ్ట్ ఇరిగేషన్, అమ్మిగుంట ఫీడర్, ఉన్నగట్ల ఫీడర్, నేలటూరు ఏజీయల్ ఫీడర్ పరిధులలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని విద్యుత్ శాఖ అధికారి ఎస్.త్రిమూర్తులు తెలిపారు. ఉండ్రాజవరం మండలంలోని పాలంగి సబ్ స్టేషన్ పరిధిలోని వివరంలో శుక్రవారం అడిఎస్ఎస్ పనుల నిమిత్తం ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఇఇ ఎస్.నారాయణ తెలిపారు.

నీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం

- జిల్లాలో 113 నీటి యాజమాన్య సంఘాలు
- నవంబరు 21 నుచి 29 వరకూ ఎన్నికలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల వేడి మొదలైంది. వైసిపి పాలనలో సాగునీటి సంఘాల ఎన్నికలు అటకెక్కించిన విషయం విదితమే. దీంతో రైతులకు అవస్థలు తప్పలేదు. తాజా కూటమి ప్రభుత్వం నీటి యాజమాన్య సంఘాల ఎన్నికలకు రంగం సిద్ధం చేయటంతో కొంత ఊరట లభించినట్లయింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కాల్వలపై ఆధారపడి లక్షలాది ఎకరాల్లో సాగు జరుగుతోంది. ఈ నేపథ్యంలో జరిగే ఎన్నికలు, రాబోయే నూతన సంఘాలపై చర్చ నడుస్తోంది. అధికార పార్టీ నేతలే ఈ ఎన్నికల్లోనూ చక్రం తిప్పుతారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. జిల్లాలో సాగునీటి వనరుల కింద ఉన్న సంఘాలకు నవంబరు 21 నుంచి 29వ తేదీ వరకు వివిధ దశల్లో ఎన్నికలు నిర్వహించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఇటీవలే గెజిట్ విడుదల ప్రచురించిన విషయం విదితమే. జిల్లాలో సాగునీటి సంఘాలు 113 ఉన్నాయి. వీటికి 21 నుంచి 29 వరకూ ఎన్నికలు నిర్వహించనున్నారు. గతంలో పంట కాలువలు అభివృద్ధి నీటి సరఫరా తీరుతెన్నులు పర్యవేక్షణ వంటి అంశాలకు ప్రధానంగా సాగునీటి సంఘాలే బాధ్యత వహించేవి. అయితే ఈ సంఘాలలోనూ రాజకీయ జోక్యం మరింత పెరగడంతో వాటి పనితీరు పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాగునీటి సంఘాలకు 2015లో చివరి సారిగా ఎన్నికలు నిర్వహించారు. ఏకాభిప్రాయం ముసుగులో తమ అనుయాయులకు కట్టబెట్టారనే ఆరోపణలు వినిపించాయి. ప్రస్తుతం ఇటువంటి విమర్శలకు అవకాశం ఇవ్వకుండా అధికార యంత్రాంగం ఏ మేరకు చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది. నీటి సంఘాలకు రెండేళ్లకు పదవీకాలం ఉంటుంది. గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ళ పాలనలో ఎన్నికలను నిర్వహించలేదు. తెలుగుదేశం ప్రభుత్వమూ 2017లో ఎన్నికలు నిర్వహించలేదు. తాజా షెడ్యూల్ ప్రకారం ఈ నెల 31 వరకు సంఘాల పరిధిలో ఓటర్ల వివరాలను సేకరించనున్నారు. 31న ఆయా సంఘాల పరిధిలో వాటిని ప్రదర్శిస్తారు. మేజర్, మీడియం, మైనర్ సంఘాల వారీగా ఈ జాబితాల ప్రదర్శన ఉంటుంది. నవంబరు 21 నుంచి 29వ తేదీ వరకు వివిధ దశల్లో వినియోగదారుల సంఘాల సభ్యులు అధ్యక్ష,ఉపాధ్యక్ష ఎన్నికలు ఉంటాయి.



ఎన్నికల తేదీలు

నీటి యాజమాన్య సంఘాల పోలింగ్ తేదీ 21.11.2024 నుంచి 23.11.2024, డిస్ట్రిబ్యూటరీ కమిటీ పోలింగ్ తేదీ 24.11.2024 నుంచి 26.11.2024, ప్రాజెక్టు కమిటీల పోలింగ్ తేదీ 27.11.2024 నుంచి 29.11.2024

రోజూ వెయ్యి మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్



కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ప్రశాంతి

చిన్న ఇసుక రీచ్‌ల నుంచి వెయ్యి మెట్రిక్ టన్నులు, పెద్ద రీచ్‌ల నుంచి 3 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రతి రోజూ అందుబాటులో ఉంచేలా తవ్వకాలు చేపట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం తన క్యాంపు కార్యాలయం నుంచి అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వినియోగదారులకి సక్రమంగా ఇసుకను అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే డిసిల్టేషన్ పాయింట్స్‌ను బోట్స్ మ్యాన్ సొసైటీలకే కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. తొలి దఫాలో 44 బోట్స్ మ్యాన్ సొసైటీలకు అనుమతులు ఇవ్వగా, రెండు దశలో మరో 74 సొసైటీలకి అనుమతి ఇవ్వనున్నారు. కొత్తగా గుర్తించిన 74 బోట్స్ మ్యాన్ సొసైటీలకి రీచ్‌ల కేటాయింపు జరపనున్నారు. జిల్లాలో గుర్తించిన 17 ఓపెన్ రీచ్‌లలో నీటి నిలువలు ఉండడం వల్ల ఇంకా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని, వాటిలో 16 ఓపెన్ రీచ్‌లకు డిఎల్ఎస్‌సి అనుమతులు జారీ చేశామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం తొమ్మిది డి సిల్టేషన్ పాయింట్స్ వాడపల్లి, ఔరంగాబాద్, ఔరంగాబాద్-2, కొవ్వూరు, ఏరినమ్మ, దొండగుంటరేవు, ధవళేశ్వరం రెండు పాయింట్స్, రాజమహేంద్రవరం అర్బన్ (కోటిలింగాలరేవు)లో ఇసుక అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఆయా రీచ్ పాయింట్స్ సమీపంలోని సచివాలయం ద్వారా ఆఫ్‌లైన్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆయా సచివాలయంలో జారీ చేసే పర్మిట్ పత్రాలు, ట్రక్కు షీట్ అనుసరించి, రీచ్‌లలోకి అనుమతించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సీజ్ చేసిన ఇసుక నిలవ ఉంచిన పాయింట్స్‌లో అందుబాటులో ఉండే ఇసుకను ఆఫ్ లైన్ విధానంలో ప్రభుత్వ పనులకు జరిపే కేటాయింపులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. వినియోగదారులకి ఎటువంటి ఆటంకం లేకుండా ఆన్‌లైన్‌లో సరఫరాపై దృష్టి పెట్టాల్సి ఉందని, సాంకేతిక పరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఇచ్చే ఇళ్ల నిర్మాణం కోసం, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్ అండ్ బి, విద్యుత్ తదితర శాఖలకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉంచాల్సి ఉంటుందన్నారు. హౌసింగ్ దీపోత్సవాన్ని పురస్కరించుకుని ఇళ్ల నిర్మాణాల పనులకి, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

3వ రోజుకు నిరవధిక దీక్ష

ప్రజాశక్తి-గోకవరం

గుమ్మళ్లదొడ్డిలో అస్సాగో కంపెనీ బాధితులు చేపడుతున్న నిరవధిక నిరాహార దీక్షలు గురువారం 3వ రోజుకు చేరాయి. అధిక సంఖ్యలో కంపెనీ బాధితులు దీక్షా శిబిరం వద్దకు చేరి మద్దతు ప్రకటిస్తున్నారు. కంపెనీని ఇక్కడి నుంచి తరిమి కొట్టే వరకు దీక్ష విరమింప చేసేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి మరోతి శివ గణేష్, సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్రకు మద్దతుగా పాటంశెట్టి శ్రీదేవి నిరాహార దీక్షకు దిగారు. మూడు రోజులుగా దీక్ష చేస్తున్న శివ గణేష్, సూర్యచంద్ర ఆరోగ్యాలు క్షీణిస్తుండడంతో స్థానిక వైద్యులు గంట గంటకూ వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

ఆర్‌డిఒ కృష్ణ నాయక్ బృందం చర్చలు విఫలం

రాజమహేంద్రవరం ఆర్‌డిఒ కృష్ణ నాయక్ బృందం దీక్షా శిబిరం వద్ద నిరసనకారులతో చర్చించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌డి కృష్ణ నాయక్ నచ్చచెప్పే ప్రయత్నం చేయగా, గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కంపెనీని పూర్తిస్థాయిలో మూసే వరకూ తమ నిరసన కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తామని, దానిలో గ్రామస్తులను భాగస్వామ్యం చేస్తామని ఆర్‌డిఒ వివరించగా గ్రామస్తులు పూర్తిగా వ్యతిరేకించారు. తక్షణం కంపెనీని పూర్తిస్థాయిలో మూసే వరకు ఎటువంటి కమిటీలలో తాము ఉండబోమని తెలిపారు. అనంతరం దీక్షా శిబిరం నుంచి కంపెనీని ముట్టడించేందుకు భారీ ర్యాలీగా నిరసనకారులుగా వెళ్లగా విషయం తెలుసుకున్న పోలీసులు ప్రధాన రహదారిపై వారిని అడ్డుకున్నారు. సుమారు గంట సేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది.



దీక్షలో పాల్గొన్న నిరసనకారులు

సిఎం రిలీఫ్ ఫండ్ సాయం అందజేత

ప్రజాశక్తి-పెరవలి

కానూరుకు చెందిన వీరమళ్ల రాంబాబు, ఖండవల్లికి చెందిన గంటా నాగ వెంకట సుబ్రహ్మణ్యం తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతుండగా మంత్రి కందుల దుర్గేష్ చొరవతో వారికి సిఎం సహాయ నిధి నుంచి సాయం అందించారు. నిడదవోలులో మంత్రి దుర్గేష్ గురువారం రాంబాబుకు రూ.6,00,000, సుబ్రహ్మణ్యంకు రూ.1,50,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో పిప్పర రవి, అతికాల శ్రీను, వాకలపూడి వీర్రాజు, కొమ్మిశెట్టి రామకృష్ణ, రంకిరెడ్డి ప్రసాద్, చోడపునీడి మూర్తి, దొడ్డపట్ల భాస్కర్, బండారు నవీన్, కోలా సీతయ్య నాయుడు, అడ్డగర్ల సత్తిబాబు, చల్లా రాంబాబు, పులిదిండి నాగరాజు పాల్గొన్నారు.



బాధితులకు సాయం అందిస్తున్న మంత్రి దుర్గేష్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

26న డివైఎఫ్ఐ సమావేశం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఈ నెల 26న డివైఎఫ్ఐ జిల్లా విస్తతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ముఖ్య నాయకులు కోరారు. గురువారం ప్రజాసంఘాల కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వి.రాంబాబు, డి.అశోకుకుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 26నన బాలోత్సవ భవన్, ఇన్నీస్‌పేటలో డివైఎఫ్ఐ జిల్లా విస్తత స్థాయి సమావేశానికి జరుగుతుందని తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాము హాజరవుతున్నారని తెలిపారు. 1980లో డివైఎఫ్ఐ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు యువజనుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఖాళీగా ఉన్న 35 వేల భర్తీ చేయాలని, మెగా డిఎస్‌సి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

యుఎన్ ఆవిర్భావ ఉత్సవం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రపంచ దేశాలు ప్రజల మధ్య శాంతి, సామరస్యం కోసమే ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం జరిగిందని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్ఎం దున్నా దుర్గారావు అన్నారు. గురువారం ఐక్య రాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కుమారి, వరలక్ష్మి, మరియమ్మ పాల్గొన్నారు.

నన్నయ, కాప్స్ మధ్య ఎంఒయు

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ, సెంటర్ ఫర్ ఎపి స్టడీస్ (కాప్స్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యూనివర్సిటీలో గురువారం విసి ఆచార్య వై.శ్రీనివాసరావు సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకార్, కాప్స్ సెక్రటరీ ఓలేటి సత్యనారాయణ ఎంఒయు పత్రాలపై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు విసికి తెలియజేస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, కాప్స్ మధ్య పరస్పర అంగీకారయోగ్యంగా ఒప్పందం జరిగిందన్నారు. విద్యాసంబంధ కార్యక్రమాలు, పరిశోధన, ప్రచురణ సహకారాలకు సంబంధించిన అంశాలతో ఈ అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. ముఖ్యంగా సాంస్కతిక గుర్తులను ప్రోత్సహించడానికి మరియు ముందుకు తీసుకెళ్లడానికి, వివిధ సింపోజియం, సెమినార్లు నిర్వహణ సహకారం అందుతుందన్నారు. పరిశోధన, సంకలనం, రచనల ఆధారంగా కూడా సులభతరం చేస్తుందన్నారు. ఎపిని ప్రోత్సహించడానికి నిపుణులు, పరిశోధకులతో జోన్‌లు/ప్రాంతం లేదా థీమ్‌లు సమావేశాల నిర్వహణకు ఉపయోగపడుతుందన్నారు. ఎపి వారసత్వానికి సంబంధించిన వివిధ అంశాలపై పరిశోధన, ప్రచురణను ప్రోత్సహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఔన్నత్యాన్ని తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలలో ప్రచురించి జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్ళేందుకు ఉపయోగపడుతుందన్నారు. త్వరలో నన్నయ విశ్వవిద్యాలయంలో కాప్స్ సహకారంతో ఎపి సాంస్కతిక వైభవం సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య కె.శ్రీరమేష్, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆచార్య డి జ్యోతిర్మయి, డాక్టర్ వి.పెర్సిస్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ డీన్ ఆచార్య కె.రమణేశ్వరి, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య కెవి.స్వామి, డాక్టర్ సజనారాజ్ తదితరులు పాల్గొన్నారు.



పత్రాలు మార్చుకుంటున్న సంస్థ ప్రతినిధులు



పోలీసు క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్‌పి నరసింహ కిషోర్

వార్షిక పోలీస్ క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం వార్షిక పోలీస్ క్రీడలను ఎస్‌పి నరసింహ కిషోర్ ప్రారంభించరు. స్పోర్ట్స్ ఫ్లాగ్‌ను ఎగురవేసి, క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బందిలో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి 'పోలీస్ స్పోర్ట్స్ మీట్' ఎంతో దోహదపడుతుందన్నారు. 24 గంటలూ విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బందికి ఈ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారిలో ఉన్న క్రీడాప్రతిభకు గుర్తింపు వస్తుందన్నారు. జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర పోలీస్ మీట్‌కు పంపిస్తామన్నారు. పోలీసులు వారి పిల్లల్ని కూడా గేమ్స్ ఎక్కువగా ఆడించాలని దాని ద్వారా వారు మానసికంగా, శారీరకంగా ధృఢంగా అవుతారని తెలిపారు. గేమ్ స్పిరిట్‌తో ఈ ఆటల పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు సాగే ఈ స్పోర్ట్స్ మీట్‌లో 7 జోన్లకు సంబంధించిన 7 టీములు కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్, 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగుపందెం, హైజంప్, లాంగ్ జంప్, క్రికెట్, టెన్నీస్, షటిల్ మొదలగు క్రీడలలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి అల్లూరి వెంకట సుబ్బరాజు, అనసూరి శ్రీనివాసరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదుపై సమీక్ష

ప్రజాశక్తి-పెరవలి

టిడిపి మండల అధ్యక్షుడు అతికాల రామకృష్ణమ్మ ఆధ్వర్యంలో గురువారం పెరవలిలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 26న టిడిపి ఆధ్వర్యాన నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అతికాల శ్రీను, ఐటిడిపి అధ్యక్షుడు అబ్బిశెట్టి సత్తిరాజు, రాజమండ్రి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రామాంజనేయులు, తెలుగు రైతు అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి, తెలుగు యువత అధ్యక్షుడు బర్రే దొరస్వామి, వాకలపూడి వీర్రాజు, రాపాక ప్రమీల కుమారి, మాణిక్ రెడ్డి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

కౌలు రైతులకు సాగు హక్కు కార్డులు


ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

భూయజమాని యొక్క పట్టాదారుల హక్కులకు ఎటువంటి భంగం కలుగకుండా కౌలు రైతులకు సాగు హక్కు కార్డును వ్యవసాయ శాఖ ద్వారా అందించాలని కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గహంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఎపి నూతన సాగుదారుల హక్కుల చట్టం2024 అమలుపై సూచనలను సలహాలను స్వీకరించడం కోసం ప్రాంతీయ సదస్సును కౌలు రైతులు, భూ యజమానులు, వ్యవసాయ శాఖ, బ్యాంకర్స్‌తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో రూపొందించిన కౌలుదారు చట్టాల్లో లోపాలని అధిగమించి, నూరుశాతం కొత్త చట్టం అమలు ప్రయోజనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వాస్తవంగా భూమిపై సాగు చేసే రైతులకు ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుండి పంట రుణాలు పొందేందుకు, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా, నగదు బదిలీ పథకాలు, వంట ఉత్పత్తుల సేకరణ, వంట నష్ట పరిహారం, ఇతర పథకాల ప్రయోజనాలను అందించడం ధ్యేయంగా నూతన చట్టం ద్వారా వీలు కల్పిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు వి.శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ డివి.ప్రసాద్, ఎం.పద్మావతి, ఎం.గోపాలరావు, డిహెచ్ఒ బి.సుజాత కుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

కార్టూ'నిజం'



బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గురువారం ఇంటర్ కాలేజీయట్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌ను విసి ఆచార్య వై.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున 42 రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలలో ఎంతో ప్రతిభావంతులైన గ్రామీణ యువత వెలుగులోకి వచ్చి ఉన్నత స్థాయి పోటీలలో సత్తా చాటుతున్నారని చెప్పారు. నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. దీనిలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారుల టీమ్ నవంబర్ 1 నుండి 5 వరకు బెంగళూరులో క్రిస్ట్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. క్రీడాకారులతో తమ ప్రతిభతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, స్పోర్ట్స్ బోర్డ్ ఇన్చార్జ్ కోఆర్డినేటర్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎంవిఎస్-ఎస్.మూర్తి, సెలక్షన్ కమిటీ మెంబర్స్ రైల్వే కోచ్ ప్రసాద్, బాపిరెడ్డి, అబ్జర్వర్ పిఆర్ కాలేజ్ పీడీ రమణ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న విసి శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

నగరంలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనరు కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఇంజినీరింగ్ విభాగంతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని రోడ్లలోని గుంతలు పూడ్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి అంచనాలు తయారు చేయాలని అన్నారు. ప్రారంభించవలసిన పనులు వెంటనే ప్రారంభించాలని, వర్షాకాలం పూర్తి అయినందున బిటి రోడ్లకు సంబంధించి పనులకు అంచనాలు తయారు చేయాలన్నారు. రోడ్లు వేసేటప్పుడు పూర్తిగా వేయాలని రోడ్డుకు డ్రైనుకు మధ్య గ్యాప్ లేకుండా చూడాలని ఆదేశించారు. డివైడర్లలో వేసిన మొక్కలను జాగ్రత్తగా సంరక్షించాలని, పార్కుల్లో పచ్చదనాన్ని పెంపొందించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మదర్సా ఆలీ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

విద్యారంగ సమస్యలు పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 6న చలో కలెక్టరేట్, అక్టోబర్ 28, 29, 30 వ తేదీల్లో మండల కేంద్రాల ధర్నాలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆర్ట్స్ కళాశాల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై భాస్కర్, ఎన్.రాజా మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా విద్యార్థుల సమస్యలు పట్టించుకోవట్లేదన్నారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.3,480 కోట్ల విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని, డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు కేటాయించి, మెస్ ఛార్జీలు రూ.3000 పెంచాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, జిఒ నెం.77 రద్దు చేసి పీ.జీ చదివే విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ వర్తింప జేయాలని, తల్లికి వందనం, పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్స్‌తో ఈ ఆందోళనలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కనక, సహాయక కార్యదర్శి కె.జ్యోతిర్మయి, కమిటీ సభ్యులు సురేష్, నాని పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గంలో నాటు సారా మాఫియాపై నిఘా పెట్టామని ఎక్సైజ్ సిఐ పి.శివప్రసాద్ తెలిపారు. నాటు సారా తయారు చేసినా, అమ్మకాలు నిర్వహించినా కేసులు తప్పవన్నారు. ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో గురువారం ఉదయం ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించి 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వంశీరామ్, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్, కానిస్టేబుళ్లు కిరణ్ పాండే, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం - రాజమహేంద్రవరం ఎడిబి రోడ్డు సూరంపాలెం సమీపంలో ఎదురుఎదురుగా వస్తున్న ఆటోలు ఢీకొట్టుకున్నాయి. అదే సమయంలో ఆటో వెనకనే వస్తున్న మరో ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక ఆటో తిరగబడటంతో ముగ్గురు గాయాలపాలయ్యారు. గాయపడిన ముగ్గురిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- తాళ్లరేవు

తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని కోరంగి పోలీసులు తెలిపారు. కోరంగిలో ఆర్‌టిసి బస్సు ఎక్కి యానాం వరకు టికెట్ తీసుకున్న ఈ వ్యక్తి, నీలపల్లి వచ్చేసరికి అస్వస్థతకు గురయ్యాడు. తోటి ప్రయాణికులు వెంటనే 108కు సమాచారం ఇచ్చి తాళ్లరేవు సిహెచ్‌సికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఆయన సమాచారం తెలిసినవారు కోరంగి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

ఓచర్ పెయిడ్ ఉద్యోగులకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - యానాం

ప్రజా పనుల శాఖలో ఓచర్ పెయిడ్ ఉద్యోగులుకు సిఐటియు మద్దతు తెలిపింది. తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు చేపట్టిన ఆందోళన గురువారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, నాయకులు ఇళ్ల వాసు వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలను రూ.18 వేలు చేస్తామనిసీఎం రంగస్వామి హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని అమలు చేయడం లేదన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.10 వేలతో కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలి అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఉండాలన్నారు. వీరని ఎంటిఎస్ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రి నాగబాబు, కలిదిండి అచ్యుత రామరాజు, కాలాడి నాగేశ్వరరావు, చల్లా శ్రీనివాస్, చీకట్ల శ్రీనివాస్, మన్నే మురళి, పంపన అప్పన్న బాబు, అడప దయానందస్వామి, కె.వెంకటాచలం, దడాల సత్యనారాయణ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ

సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి -తాళ్లపూడి

ప్రతి ఒక్క పౌరుడూ సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకొని దానిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తహశీల్దారు రవీంద్రనాథ్ అన్నారు. తాళ్లపూడి మండల కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టంపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో తహశీల్దారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రుచిత మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం విధి విధానాలను సక్రమంగా వినియోగించుకునే విధంగా మార్గాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఒ నిర్మల, ఎంఇఒ నెహ్రూజీ రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


ఇళ్ల పట్టాల సమస్యను వివరిస్తున్న లబ్ధిదారులు

సరి చేసి ఇళ్ల పట్టాలు ఇస్తాం

ప్రజాశక్తి -రాజానగరం

ఇళ్ళ పట్టాలు మెత్తం సరి చేసి అర్హులకు దగ్గర ఉండి ఇళ్ళు పట్టాలు ఇస్తామని ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ప్రజావాణి సమస్యలపై గురువారం పరిష్కార వేదిక నిర్వహించారు. దీనిలో సాయిబాబా గుడి సమీపంలో జగన్న కాలనీ ఇళ్ల పట్టాల లబ్ధిదారులు ఇళ్ళకు విద్యుత్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఎంఎల్ఎ బత్తుల మాట్లాడుతూ ప్రస్తుతం ఈ స్థలం కోర్టు పరిధిలో ఉందన్నారు. ఈ కాలనీలో 435 మంది ఇంటి స్థలాలకు 318 ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు ఉందని చెప్పారు. ఇది పెద్ద స్కామ్ అని, దీనిని మెత్తం సరిచేసి అర్హులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. కోర్టు అడ్డంకులు తొలగిన తర్వాత లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకొండ వీరన్న చౌదరి, మోది సత్తిబాబు, నీలపాల అరవరాజు, నూనె వెంకన్న, తోట రామకృష్ణ పాల్గొన్నారు.

అక్రమ లేఔట్‌లను క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రుడా పరిధిలోని అక్రమ లేఔట్‌లను క్రమబద్ధీకరించడం ద్వారా సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో రుడా బోర్డ్ సమావేశంలో చైర్‌పర్సన్ అయిన కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వైస్ చైర్మన్ కేతన్ గార్గ్, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవడం, రుడా పరిధిలో అనుమతులు జారీ కోసం వసూలు చేసే దరఖాస్తు రుసుము మొత్తాన్ని రు.500 నుంచి రూ.1000కి పెంపును సభ్యుల ఆమోదంతో సమావేశంలో ఆమోదించారు. రుడా పరిధిలో ముఖ్యంగా పురపాలక సంఘాల పరిధిలో పార్కుల అభివృద్ధి కోసం సూచనలు చేశారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, కమిషనర్

సందర్భంగా సెక్రటరీ శైలజ గత బోర్డు మీటింగులో అంశాలపై చర్యల నివేదనను వివరించారు. ఈ సమావేశంలో టూరిజం ప్రాంతీయ సంచాలకులు వి.స్వామి నాయుడు, ఇన్చార్జి జిల్లా గ్రామ పంచాయతి అధికారి ఎం.నాగలత, కె.తిలక్ కుమార్, ఎస్‌బివి.రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, ఇన్‌ఛార్జి డిపిఒ ఎం.నాగలత, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణపై సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఖరీదు సీజన్ 2024 ధాన్యం సేకరణ విషయంలో రైస్ మిల్లర్లకు, రైతులకు మధ్య వారధిలా సిబ్బంది పని చేయాలని తహసీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ సిబ్బందికి సూచించారు. గురువారం ఉండ్రాజవరం వెలుగు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన ధాన్యం సేకరణ విషయంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రానున్న ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు సంబంధించి సిబ్బంది ముందస్తు చర్యలతో రైతులకు ఎటువంటి ఇబ్బందీ కలుగకుండా చూడాలన్నారు. గోనె సంచులు మొదలుకొని, తేమ, రవాణా, ప్లాస్టిక్ బరకాలు, వర్షాలు పడే అవకాశం ఉంటే జట్టు కూలీలను రెట్టింపు


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

చేసుకోవాలని సూచించారు. నవంబర్ మొదటి తేదీ, శుక్రవారం నుంచి మండలంలో ధాన్యం సేకరణ ప్రారంభమవుతుందని వ్యవసాయ అధికారి ఎం.విశ్వాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వివివి.రామారావు, మండల వ్యవసాయ అధికారి ఎం.విశ్వాసరావు, సివిఎస్‌డిటిఎస్‌ఎస్.సుధీర్ రెడ్డి, రైస్ మిల్లర్స్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

పేరుకుపోయిన చెత్తతో అవస్థలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని సూర్యారావుపాలెం, పొలిమేరల మూడు వైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానిక నివాసితులు వేడుకుంటున్నారు. ఒకవైపు నిర్మాణం అవుతున్న సచివాలయ నూతన భవనం, మరోవైపు ఉన్నత పాఠశాల మార్గమధ్యంలో ప్రధాన రహదారిపై ఇరువైపులా చెత్త పేరుకు పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తరచూ వర్షాలు కురుస్తుండడంతో చెత్త కుళ్ళిపోయి, దుర్గంధం విడుదల కావడంతో భరించలేకున్నామని



రోడ్డుకిరువైపులా పేరుకుపోయిన చెత్త.

పాఠశాల విద్యార్థులు పలువురు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి, చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

కరాటే పోటీల్లో చిన్నారుల ప్రతిభ

ప్రజాశక్తి-కడియం

జపాన్ షోటోఖాన్ ఆధ్వర్యంలో వైజాగ్, హైదరాబాద్, చెన్నై, ఏలూరు లలో జరిగిన నేషనల్ కరాటే పోటీల్లో కడియం గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు పథకాలు సాధించినట్లు కరాటే కోచ్ కె.జానకి రాముడు తెలిపారు. వీరిలో 8 మంది బంగారు పతకాలు, పది మంది వెండి పతకాలు, పన్నెండు మంది రజత పతకాలు సాధించారని జానకి రాముడు తెలిపారు.


పతకాలు సాధించిన కడియం చిన్నారులు

'ఉచిత ఇసుక'లో దళారుల రాజ్యం

ప్రజాశక్తి-పెరవలి

ఉచిత ఇసుక పేరుతో దళారులు ర్యాంపుల్లో రాజ్యమేలుతున్నారు. మండలంలోని తీపర్రు కానూరు-పెండ్యాల ఇసుక ర్యాంపుల నుంచి ఉచిత ఇసుక పేరుతో ట్రాక్టర్లపై తరలించి గుట్టలుగా పోసి అనంతరం లారీల్లో అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారు. కానూరు ఇసుక ర్యాంపునకు వెళ్లే సిసి రోడ్డు, పెండ్యాల గ్రామంలోకి వెళ్లే రోడ్డు చెంతన ఇసుకను గుట్టలుగా డంప్ చేశారు. వీటిని లారీల్లో సుదూరప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు పట్టనట్టు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి ఉచిత ఇసుకపై అధికారులు పర్యవేక్షణ చేయాలని, అక్రమార్కుల ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.


కానూరు -పెండ్యాల రోడ్‌లో ఇసుకగుట్ట

రూ.3.90 కోట్ల పనులకు ఆమోదం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణ మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్ పర్సన్ గాద%శీ%శెట్టి శ్రీదేవి అధ్యక్షతన గురువారం జరిగింది. 15వ ఆర్థిక సంఘం నిధులతో మూడు రూ.3.90కోట్లతో అభివద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం జీరో అవర్ లో మున్సిపల్ చీఫ్ విప్ వాడ్రేవు సాయి ప్రసాద్ పట్టణంలోని పలు సమస్యలను కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతాలైన కత్తివెంటి కళాశాల వద్ద మున్సిపల్ కార్యాలయం వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించాలని అవసరం ఎంతైనా ఉందని కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు. అపరిశుభ్రంగా చెత్తాచెదారం పేరుకు పోయి, గడ్డి మొక్కలు, పిచ్చి మొక్కలు పెరిగిపోయి క్రీడా మైదానం అపరిశుభ్రంగా ఉందని నాలుగు నెలలుగా ఎవరుపట్టించుకోవట్లేదు అని విమర్శించారు. క్రీడాకారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారని కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు తక్షణమే పరిశుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఈ క్రీడా మైదానం దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు. వెంటనే దేవాదాయశాఖకు లేఖ రాసి క్రీడా మైదానాన్ని పరిశుభ్రం చేయించవలసిందిగా కౌన్సిలర్ సాయి ప్రసాద్ డిమాండ్ చేశారు. వెల్ల వాటర్ వర్క్స్ ప్రాజెక్ట్ కి నెలకి రూ.5 లక్షలు మున్సిపల్ కార్యాలయానికి రూ.3 లక్ష లు కరెంట్ బిల్లు కడుతున్నామన్నారు. సోలార్ విద్యుత్ ని ఏర్పాటు చేస్తే సంవత్సరానికి కోటి రూపాయలు మున్సిపాలిటీకి మిగులుతుందని ఆయన తెలిపారు. మెయిన్ రోడ్డు పై ఉన్న సెంట్రల్ లైటింగ్ కి జాతీయ జెండాను పోలిన రంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆయన కోరారు. పట్టణానికి స్వాగత ద్వారాలు నిర్మించడానికి గత కౌన్సిల్లో తీర్మానం కూడా జరిగిందని ఆ తీర్మానాన్ని అమలు చేసి పట్టణానికి శోభను కలిగి చేసే విధంగా స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

బడి అనంతరం విద్యాబోధన ప్రారంభం

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెం హైస్కూల్లో ఇరకాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, పార్డ్ ఇండియా నిర్వహణలో విద్యార్థులకు ఉచిత బడి తదుపరి విద్యా బోధన కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాకోళపు కాశీ విశ్వనాథంగ గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఊబా చంద్రరావు మాట్లాడుతూ విద్యాభివద్ధి దిశగా పార్డ్ ఇండియా సంస్థ దశాబ్దకాలం పైగా పలు ప్రభుత్వ స్కూళ్ళలో చదివే విద్యార్థుల కోసం చేపడుతున్న బడి తర్వాత విద్యాభోదన కార్యక్రమం విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, తదితర స్టేషనరీ వస్తువులను కాశీ విశ్వనాథం విద్యార్థులకు అందించారు. పార్డ్ ఇండియా కార్యవర్గ సభ్యులు దేవరాజు అచ్యుతరావు, సోమశెట్టి వెంకట్రావు విద్యాకమిటీ చైర్మన్ బొంతా సోమరాజు, సత్యనారాయణ, నాగరాజు, బాబూరావు, నాగమణి, జి.నాగమణి హేమ కుమార్ పాల్గొన్నారు


పరీక్షలు చేయించుకుంటున్న ఎస్ఐ శ్రీనివాసరావు

పోలీస్ స్టేషన్‌లో మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్‌లో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఉండ్రాజవరం మండల కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, తణుకు శ్రీనిధి హాస్పిటల్ వైద్యులు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఈ శిబిరంలో సిబ్బందికి సుగర్, రక్త పరీక్షలు, ఇసిజి తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఐకెపి సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

మహిళా సంఘాలకు అవగాహన

ప్రజాశక్తి -తాళ్లపూడి

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడంతోపాటు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీ రుణాల గురించి అవగాహన కల్పించాలని చిన్న పరిశ్రమల అభివద్ధి, బ్యాంకు ప్రోగ్రామింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. తాళ్లపూడి సెర్ప్ కార్యాలయంలో ఎపిఎం మంగాయమ్మ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఒక సమావేశంలో విఒఎలు, సిసిలకు మహిళలకు రుణ సౌకర్యం కల్పించే విషయంపై అవగాహన కల్పించారు. మహిళలకు అవగాహన కల్పించడంతోపాటు యూనిట్ల ఎంపికతో మహిళల జీవన విధానంలో మార్పు వచ్చేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వెంకటయ్య, ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, డిపిఎం హేమంత్ పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీస్‌తో ప్రజలతో సత్సంబంధాలు

ప్రజాశక్తి-కడియం

ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం ద్వారా ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎస్‌పి నరసింహ కిషోర్ సిబ్బందికి సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన సౌత్ జోన్ డిఎస్పి ఎస్.భవ్య కిషోర్‌తో కలిసి కడియం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలన్నారు. అక్రమ మద్యం, గంజాయి, నాటుసారాను నియంత్రించాలని అదేశించరాఉ. జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని సూచించారు. సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, నర్సరీలోనూ మహిళా రక్షణ చట్టాలపై వివరించి వారికి రక్షణగా పోలీస్ వారు అండగా ఉన్నారనే ధైర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడియం సిఐ ఎ.వెంకటేశ్వరరావు, కడియం ఎస్‌ఐలు దుర్గాప్రసాద్, ధనలక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.



స్టేషన్లో సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్‌పి

పుష్కరాల రేవులో ఎంఎల్ఎ వాసు తనిఖీలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

రానున్నది కార్తీక మాసమంలో గోదావరి స్నానాలకు అధిక సంఖ్యలో జనం వచ్చే అవకాశం ఉండడంతో ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ పుష్కరాలరేవులో గురువారం తనిఖీ చేశారు. స్నానాలకు అరకొర సౌకర్యాలే ఉన్నాయని, రుడా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లాకర్లు సక్రమంగా ఇవ్వడం లేదని, మరుగుదొడ్ల వినియోగానికి రూ.5 కాకుండా రూ. 10 వసూలు చేస్తున్నారనే సమస్యలపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆయన పుష్కరాల రేవును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నగర పాలక సంస్థ ఎంహెచ్‌ఒను పిలిచి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. లాకర్లు నిత్యం అందుబాటులోకి తీసుకువచ్చి నామ మాత్రపు రుసుం వసూలు చేయాలని, మరుగుదొడ్ల వినియోగం నిమిత్తం రూ.5 మాత్రమే వసూలు చేయాలని ఆయా రేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్తీక మాసం సమీపిస్తున్నందున భక్తులకు ఇబ్బంది లేకుండా ఘాట్ల వెంబడి నది ఒడ్డున ఇసుక వేయించాలని సూచించారు. నాయకులు ఇన్నమూరి దీపు, శెట్టి జగదీష్, నిమ్మలపూడి గోవింద్, ఎంఎస్.రావు, మొకమాటి సత్యనారాయణ, బూరా రమణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.


పుష్కరాల రేవులో తనిఖీలు నిర్వహిస్తున్న ఎంఎల్ఎ వాసు


బాలలతను సత్కరిస్తున్న సిబ్బంది

పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేందుకు మోటివేషనల్ స్పీకర్ బాలలత ఆధ్వర్యాన గురువారం ఆర్ట్స్ కళాశాలలో అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. విద్యార్థులు తమను తాము నమ్ముకొని కష్టపడి ముందుకు నడిచినప్పుడు ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని తెలిపారు. ఎంతో కష్టపడి చదివి ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లుగా నిలిచిన ఎంతోమంది జీవితాలను గురించి విద్యార్థులకు బాలలత వివరించారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రామచంద్ర ఆర్కే ఈ కార్యక్రమంలో పాల్గొని, బాలాలతను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఎన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి.వెంకట్రావు, డాక్టర్ సీతామహాలక్ష్మి, డాక్టర్ జె.సురేష్, డాక్టర్ బి.మల్లికార్జున పాల్గొన్నారు.

అస్సాగో పరిశ్రమ సమస్య పరిష్కారానికి కమిటీ

రాజమహేంద్రవరం రూరల్ : గుమ్మళ్లదొడ్డిలో అస్సాగో ఇథనాయిల్ ఇండస్ట్రీస్ సమస్యపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. అధికారులతో కూడిన బృందం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిపై వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, అస్సాగో పరిశ్రమ ప్రతినిధులతో సమస్య పరిష్కార కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీలో రెవెన్యూ, పరిశ్రమలు, పర్యావరణ. తదితర శాఖల అధికారులు ఉంటారని తెలిపారు. పరిశ్రమ కాలుష్య ప్రభావం, స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు, గ్రామస్తుల అభ్యంతరాలపై అధ్యయనం చేస్తారన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, జిల్లా పరిశ్రమల అధికారి రామన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇఇ ఎంబిఎస్.శంకర రావు, ఇండస్ట్రీస్ ప్రమోషనల్ అధికారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థిని వెన్నెల మృతదేహానికి పంచనామా

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యార్థి చెక్కపల్లి వెన్నెల మృతదేహానికి గురువారం పంచనామా నిర్వహించారు. ఈనెల 18న వెన్నెల మరణించింది. మృతదేహాన్ని నది పరివాహక ప్రాంతంలో పూడిపెట్టారు. తండ్రి ఫిర్యాదు మేరకు గురువారం సాయంత్రం పంచనామా నిర్వహించారు. ఎస్ఐ ఎం అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని మడికి శివారు చిలకలపాడుకు చెందిన చెక్కపల్లి బాబి ద్వితీయ కుమార్తె వెన్నెల షిరిడి సాయి స్కూల్లో పదవ తరగతి చదువుతూ యాజమాన్యం ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మతదేహానికి ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.రాము ఆధ్వర్యంలో మండల మేజిస్ట్రేట్ కెజె.ప్రకాష్ బాబు సమక్షంలో గురువారం సాయంత్రం ప్రభుత్వ వైద్యులు పంచినామా చేసారన్నారు. కేసు దర్యాప్తులో ఉందని పూర్తి వివరాలు సేకరించిన వెంటనే వెల్లడిస్తామన్నారు.

విద్యార్థిని చెక్కపల్లి వెన్నెల ఆత్మహత్యపై దర్యాప్తు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ షిరిడి సాయి విద్యానికేతన్ యాజమాన్యం వేధింపుల వల్లే విద్యార్థిని వెన్నెల ఆత్మహత్య చేసుకున్నదన్న ఘటనపై పిడిఎస్‌యు నాయకులు పూర్తి స్థాయిలో విచారించారన్నారు. పాఠశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులపై వేధింపుల ఆపాలని, వెన్నెల కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమగ్ర దర్యాప్తు చేయాలని ఇటువంటి ఘటనలు విద్యాసంస్థల్లో జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆత్మహత్యలు అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బివి.లంక వాసుల ర్యాలీ

మండలంలోని మడికి శివారు చిలకలపాడుకు చెందిన చెక్కపల్లి బాబి ద్వితీయ కుమార్తె వెన్నల ఆత్మహత్యపై తండ్రి ఆవేదన మేరకు స్పందించిన బడుగువానిలంక వాసులు వెన్నెలకు న్యాయం జరగాలని కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు.

అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ పి.సునీల్ కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని దానిని పొందేందుకు 18 సంవత్సరాలు వయసు పైబడిన ప్రతి ఒక్కరు ఫారం 6 ద్వారా ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించారు. 2025 జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటు నమోదుకు అర్హులని ఆయన తెలిపారు. అనంతం కళాశాలలో విద్యార్థులకు ఫారం 6 పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ కె. రవి, కరెస్పాండెంట్ ఎం.నాగరాజు, విఆర్‌ఒలు వెంకటేశ్వర రావు, పులుగు ప్రసాద్, మహిళా కార్యదర్శి విజయ లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

రాజోలు : గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. గురువారం రాజోలు అంబేద్కర్ సామాజిక భవనంలో నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ల ప్రసన్న కుమార్ అధ్యక్షతన రాజోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఎం.గోపాలకష్ణ రాజు, చెల్లింగి త్రిమూర్తులు, దేశినీడి భాస్కర్,అల్లూరి మధురాజు, చిలపాటి శ్రీధర్,తోటే ప్రతాప్, దీపాటి సత్తిబాబు పాల్గొన్నారు.

రన్నింగ్‌లో ప్రశాంతి ప్రతిభ

ఉప్పలగుప్తం : రన్నింగ్‌లో భీమనపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అండర్-14 విభాగంలో భీమనపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని రాకుర్తి సిరి సత్య ప్రశాంతి 400 మీటర్ల పరుగుపందంలో 3వ స్థానంలో, 600 మీటర్ల పరుగు పందెంలో 4వ స్థానంలో నిలిచింది.